## నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి



కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి

తిరుమలగిరి, నవంబర్ 2 : నామినేషన్ల స్వీకరణకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. శుక్రవారం నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. నేడు అన్ని గ్రామాలు, మండలాల్లో నోటిఫికేషన్ పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డీఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## అనుమతులు లేకుండా బీజేపీ రోడ్డు షో

- అడ్డుకున్న ఎన్నికల అధికారులు



మోత్కూరులో బీజేపీ తుంగతుర్తి అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అడ్డుకున్న ఎన్నికల సహాయ అధికారులు

మోత్కూరు, నవంబర్ 2 : ఎన్నికల నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల మండల సహాయ అధికారులు అన్నారు. బీజేపీ తుంగతుర్తి అభ్యర్థి కడియం రామచంద్రయ్య మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం రోడ్ షో నిర్వహించగా అనుమతి లేకపోవడంతో అధికారులు అడ్డుకున్నారు. దాంతో నియోజక వర్గం రిటర్నింగ్ అధికారితో రామచంద్రయ్య ఫోన్‌లో మాట్లాడి సంజాయిషి ఇచ్చారు. ఎన్నికల నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని ఎన్నికల మండల సహాయకులు లక్ష్మీనర్సింహనాయుడు, శ్రీకాంత్ అన్నారు.

## నూతనకల్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నూతనకల్ మండల కేంద్రంలో పోలీసుల కవాతు

నూతనకల్, నవంబర్ 2 : ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ చలిగంటి నరేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు, కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. గ్రామాల్లో గొడవలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది అరవింద్, నారాయణ, విజయ్, లక్ష్మణ్, హరి, తిరుపతి పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి: ఏఓ శశిధర్‌రెడ్డి

అర్వపల్లి, నవంబర్ 2 : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఏఓ శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ శోభ, నిర్వాహకులు ఖమ్మంపాటి నరేశ్, రైతులు శంకర్, మధు, కిరణ్, సైదులు, జానీ, అంజయ్య పాల్గొన్నారు.

# అణిచివేత వైపా.. అభివృద్ధి వైపా!

- ప్రజలు ఆలోచించుకోవాలి
- తుంగతుర్తి నియోజక వర్గ చిరకాల కోరికలు నెరవేర్చా
- అడ్డగూడూరు మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- పాల్గొన్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



అడ్డగూడూరు : మానాయికుంటలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు, నవంబర్ 2 : అరవై ఏండ్ల అణచివేత వైపు ఉంటారా తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధి వైపు నడుస్తారా ప్రజలు ఆలోచించుకోవాలని తుంగతుర్తి నియోజక వర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, గోవిందాపురం, మనాయికుంట, గట్టుసింగారం, జానకిపురం, చిన్నపడిశాల, చౌళ్లరామారం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజక వర్గంలో 60 ఏండ్లలో జరుగని అభివృద్ధిని కేవలం తొమ్మిదిన్నరేండ్లలో రూ.3 వేల కోట్ల పైచిలుకు నిధులతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అడ్డగూడూరును మండలం చేయడం, మానాయికుంట బ్రిడ్జి నిర్మించినట్లు తెలిపారు. అడ్డగూడూరు మండల కేంద్రం నుంచి లక్ష్మీదేవికాల్వ వరకు రూ.5 కోట్లతో బీటీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణం జరుగుతున్నట్లు వెల్లడించారు. గోదావరి జలాలు బునాదిగానికాల్వ నుంచి ధర్మారం వరకు అందించనున్నట్లు చెప్పారు. నియోజక వర్గంలో 50 వేల మందికి ఆసరా పింఛన్లు, 95 వేల మందికి రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందుతున్నాయన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు, గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు దశల వారిగా అర్హులైన వారికి అందజేయనున్నట్లు తెలిపారు. తిరిగి అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు రూ.5,016 ఇస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను మరోమారు గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

### ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే నాయకులకు బుద్ధి చెప్పాలి..

రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు మాత్రమే గ్రామాల్లోకి వచ్చే నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం నుంచి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ అభివృద్ధి జరిగింది మాత్రం శూన్యం అన్నారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి జరుగుతున్నట్లు చెప్పారు. మోత్కూరుకు పోస్టుమార్టం దవఖానా, అగ్నిమాపక కేంద్రం ఎమ్మెల్యే మంజూరు చేయించినట్లు తెలిపారు. రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అయితే నియోజక వర్గానికి కిశోర్‌కుమార్ రక్ష అని కావునా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, నాయకులు పూలపల్లి జనార్దన్‌రెడ్డి, చిత్తలూరి నరేశ్, జక్కుల యాదగిరి, కడారి సైదులు, మేకల జగన్, బాలెంల విద్యాసాగర్, చిగుళ్ల రమేశ్, కొప్పుల సోమిరెడ్డి, మెట్టు భాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- వెలిశాల కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లోకి..



వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి, నవంబర్ 2 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి అండగా ఉండేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏపూరి అవిలయ్య, వీరమల్లు, శ్రీరాములు, నరేశ్, మైసయ్య, సమ్మయ్య, వీరసోములు, సైదులుతో పాటు పలువురు తిరుమలగిరిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపాటి రవీందర్, పొన్నం వెంకన్న, స్టాలిన్, కో ఆప్షన్ మెంబర్ మౌలానా, యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి

తుంగతుర్తి, నవంబర్ 2 : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని వెంపటి గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇప్పటికే కొనసాగుతున్న సంక్షేమ పథకాలను పెంచి అందివ్వడంతోపాటు రూ.400కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటేసి కిశోర్‌కుమార్‌ను మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, తునికి సాయిలు, బాషబోయిన వెంకన్న, వీరస్వామి పాల్గొన్నారు.

**అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి..**

నూతనకల్ : గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి అన్నారు. నూతనకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమావేశంలో బద్దం ప్రశాంత్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, మొగుళ్ల వెంకన్న పాల్గొన్నారు.

**ఈటూరులో ఇంటింటి ప్రచారం..**

నాగారం : ఈటూరు గ్రామంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మ్యానిఫెస్టోను వివరించారు. గ్రంథాలయ చైర్మన్ చిల్లర చంద్రమౌళి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడిశాల యాదగిరిగౌడ్, తిరుమలగిరి మార్కెట్ మాజీ డైరెక్టర్ షీలా యాదగిరి పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటేయాలి..**

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మున్సిపాలిటీ కేంద్రం జంగాల కాలనీ, రజక కాలనీ, కొండగడప తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. రైతు బంధు మండల కో ఆర్డినేటర్ కొండ సోంమల్లు, జిల్లా కమిటీ సభ్యురాలు దబ్బెటి శైలజ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధికే పట్టం కట్టాలి..**

మద్దిరాల : కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరుతూ మండల కేంద్రంలో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మ్యానిఫెస్టోను వివరించారు. మామిండ్లమడవలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు కళింగారెడ్డి, చిననేమిలమలో మండల అధికార ప్రతినిధి రావుల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కార్రు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.



తుంగతుర్తి : వెంపటి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షురాలు లక్ష్మి



నాగారం : ఈటూరులో ప్రచారం చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ చంద్రమౌళి, బీఆర్‌ఎస్ నాయకులు



మోత్కూరు : కొండగడపలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మద్దిరాల : మామిండ్లమడవలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కళింగారెడ్డి